# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



సంపుటి : 01 | సంచిక : 313 | వరంగల్ | గురువారం, 24 సెప్టెంబర్ 2026 | పేజీలు : 02








## అంగరంగ వైభవంగా మట్టి గణపయ్య

# నిమజ్జన మహోత్సవం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి** : పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని చాటుతూ ప్రతిష్ఠించిన శ్రీ మట్టి గణపయ్య నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపయ్యకు ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించిన అనంతరం డప్పు వాయిద్యాలు, భజనలు, గణపతి నామస్మరణల మధ్య శోభాయాత్రగా నిమజ్జన కార్యక్రమం చేపట్టారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని "గణపతి బప్పా మోరియా" నినాదాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ హితమైన



మట్టి గణపతుల ప్రతిష్ఠాపన ప్రతి ఒక్కరూ చేపట్టాలని, విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో పాలకుర్తి నియోజకవర్గం సుఖశాంతులు, సుభిక్షాలతో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, మహిళలు, యువత, కార్యకర్తలు, భక్తులు, నియోజకవర్గ ప్రజలు పాల్గొని నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.











# జిల్లా స్థాయి అస్మిత రగ్బీ సిటీ టోర్నమెంట్స్



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా స్థాయి అస్మిత రగ్బీ సిటీ టోర్నమెంట్స్ బుధవారం పాలకుర్తి మండల కేంద్రంలోని చెన్నూరు గ్రామ ZPHS పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించారు. 15 సంవత్సరాలు, 18 సంవత్సరాల బాలికల విభాగాల్లో ఈ క్రీడా పోటీలు నిర్వహించారు. జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్షులు దొంతమల్ల గణేష్ అధ్యక్షతన నిర్వహించారు. బాలికల్లో క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు రగ్బీ క్రీడను మరింత ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ పోటీలను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. సీఐ భరత్ సుమన్, రాష్ట్ర రగ్బీ డెవలప్మెంట్ ఆఫీసర్ శేషు ప్రారంభించారు. గౌరవ అధ్యక్షులు కొండ రవి, ఉపాధ్యక్షులు మామిండ్ల సోమల్లు, ప్రధాన కార్యదర్శి బాలబోయిన సందీప్, చెన్నూరు ZPHS ప్రధానోపాధ్యాయులు పుస్కూరి రమేష్, చెన్నూరు గ్రామ ఉపసర్పంచ్ జంపాల పుష్పలీల అంజయ్య, పాలకుర్తి FSCS వైస్ చైర్మన్ కారుపోతుల వేణు, మాజీ ఎంపీటీసీ పుస్కూరి కళింగరావు, మాజీ సర్పంచ్ కారుపోతుల వెంకటయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి కె. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా రగ్బీ అసోసియేషన్ తరపున ఆర్గనైజింగ్ సెక్రెటరీ రావుల కుమారస్వామి, సంయుక్త కార్యదర్శులు జోడు సంతోష్, మాచర్ల సుష్మిత, కోశాధికారి నరేష్ పాల్గొన్నారు.



# ప్రకృతి పచ్చదనం లడ్డు వేలం కు స్పందన

**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి :** జనగామ జిల్లా పాలకుర్తి పట్టణంలోని చారగొండ్ల మల్లయ్య కాలనీలో ప్రకృతి పచ్చదనం వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మట్టి గణపతిని ఏర్పాటు చేశారు. కమిటీ ఆధ్వర్యంలో తొలిసారిగా నిర్వహించిన లడ్డు వేలం పాటలో డీ సునీత శ్రీనివాస్ దంపతులు అత్యధికంగా 6816 ధర పాడి దక్కించుకున్నారు. అనంతరం వినాయకుడిని ప్రకృతిలో లభించే సహజసిద్ధమైన పూలు, వస్తువులతో అలంకరించారు. వేద పండితులు దేవగిరి రామన్న, కమిటీ నిర్వాహకులు సింగా ఎంకటరాజు ఆధ్వర్యంలో స్వామివారికి చివరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైద్యులు హరిత, నరేష్, రాజు, రాజశేఖర్, ఎంకన్న, యాదగిరి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# పాలకుర్తి టు విజయవాడ గణపతి నిమజ్జనం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** గణపతి నవరాత్రి ఉత్సవంలో భాగంగా తొమ్మిది రోజులపాటు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బైరు భార్గవ్ ఆధ్వర్యంలో పాలకుర్తి మండల కేంద్రంలో గణనాథుని నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. పూజలు నిర్వహించిన అనంతరం బైరు భార్గవ్ దంపతులు కలిసి గణనాథ విజయవాడలోని కృష్ణా నదిలో గంగమ్మ ఒడికి నిమజ్జనం చేశారు.





**పాలకుర్తిలో...**



# పెద్దవంగరలో మహా అన్నదానం

**పాలకుర్తి వాణి, పెద్దవంగర :** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పెద్దవంగర మండల కేంద్రంలోని పెరిక సంఘం ఆధ్వర్యంలోని గణపతి మండపం వద్ద బుధవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అన్న ప్రసాద వితరణ దాత గ్రామ మాజీ ఉపసర్పంచ్ శ్రీరాం పురుషోత్తం (రాము) వెయ్యి మంది భక్తులకు గాను భోజనాలు ఏర్పాట్లు చేశారు. బిఆర్ఎస్ జిల్లా నాయకులు పాకనాటి సునీల్ రెడ్డి, జిల్లా నాయకులు పరిపాటి శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు శ్రీరాం సుధీర్, శ్రీరామ్ సంజయ్ భక్తులకు భోజనం వడ్డించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంతాల నుండి వందలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా అన్నదాత శ్రీరామ్ పురుషోత్తం మాట్లాడుతూ ఆ వినాయకుని కృపవల్ల ప్రతి సంవత్సరం ఏదో ఒక గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమానికి నా వంతు సహకారం అందిస్తున్నానని ఆ భగవంతుని కృప అందరికీ ఉండాలని అన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు, యువజనులు నిమ్మల కార్తీక్ , సంఘని శేఖర్, పేరం నరేష్ , కూతురు అనుదీప్ , కందుల అనిల్, గూడ సుధాకర్ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గౌడ కాలనీ లక్కీ డ్రా లో లడ్డు కైవసం చేసుకున్న దేశబోయిన శ్రీకాంత్

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల కేంద్రంలోని గౌడ కాలనీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లక్కీ డ్రాలో దేశబోయిన శ్రీకాంత్ కు దక్కింది.



# రూ.25,116లకు లడ్డు కైవసం చేసుకున్న కాంగ్రెస్ నేత గాదెపాక భాస్కర్

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల కేంద్రంలోని దర్దేపల్లి రోడ్డుకు గల శ్రీ సోమేశ్వర విఘ్నేశ్వర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంత్రోచ్చరణ మధ్య పూజలు అందుకున్నటువంటి స్వామివారి చేతిలోని లడ్డు పాలకుర్తి మండల రికార్డు స్థాయిలో రూ.25,116 లడ్డును కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గాదేపాక భాస్కర్, శిరీష దంపతులు పాట పాడి కైవసం చేసుకున్నారు.





# లక్ష్మీ గణపతి హోమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**పాలకుర్తి వాణి, దేవరుప్పల :** జనగామ జిల్లా దేవరుప్పుల మండలం, పెద్దమడూరు గ్రామంలో శ్రీ మల్లికార్జున గజానన మండలి ఆధ్వర్యంలో లక్ష్మీ గణపతి హోమం, మహా అన్నదాన కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.వారి వెంట శాశ్వత విగ్రహ దాత,అన్నప్రసాద దాత బబ్బురి శ్రీకాంత్ గౌడ్ ఉన్నారు. అనంతరం లక్ష్మీ గణపతి హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి , గణనాథుని ఆశీస్సులు పొందారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341